విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 10 అక్టోబరు 2025 | 8 పేజీలు

జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ బదిలీ

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌లు బదిలీలయ్యారు. రాష్ట్రంలో 31 మంది ఐఏఎస్‌లు బదిలీ కాగా తిరుపతి జిల్లా సివిల్ అడ్మినిస్ట్రేషన్‌లో సమర్థవంతంగా విధులు నిర్వహించిన జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ఐఏఎస్ ను ఇటీవల సాధారణ బదిలీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ స్థానం ఖాళీ అయినది. శుభం బన్సల్ బదిలీ అనంతరం తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ బాధ్యతలను ఎవరు చేపడతారో ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ఈ పదవి కొత్త వ్యక్తికి దక్కడం ద్వారా జిల్లా పరిపాలనలో ఎలాంటి మార్పులు వస్తాయో కూడా పరిశీలనలో ఉంది. జాయింట్ కలెక్టర్ బాధ్యతలు ఒక జిల్లాకు ముఖ్యమైనవి కావున, ఈ బదిలీతో తిరుపతి జిల్లా పరిపాలనలో సవాళ్లు, కొత్త అవకాశాలు ఏర్పడతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

మళ్లీ మోడీ వస్తే... రాజ్యాంగం.. కనుమరుగు

వార్త మెయిన్ పేజీలో

- యుద్ధాలు సృష్టించి, ఆయుధాలతో ట్రంప్ లబ్ధి
- ఇండియా కూటమితో మోడీకి అడ్డుకట్ట
- సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ

నరేంద్ర మోడీ మరో సారి అధికారం లోకి రాణిస్తే రాజ్యాంగం కనుమరుగై ప్రజాస్వామ్యం ప్రమాదం లో పడే ప్రమాదం పొంచి ఉందని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ స్పష్టం చేశారు. తిరుపతి జిల్లా వరదయ్య పాలెం మండల కేంద్రంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులకు ఐదు రోజుల పాటు రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతున్నాయి. నాల్గవ రోజు గురువారం ఉదయం దేశ , అంతర్జాతీయ రాజకీయ పరిణామాలను డాక్టర్ కే నారాయణ వివరించారు. ప్రపంచ దేశాల మధ్య భయంకర వాతావరణం సృష్టించి తద్వారా లబ్ధి పొందాలని అమెరికా ప్రయత్నం చేస్తోంది అన్నారు. రెండు దేశాల మధ్య గొడవలు పెట్టి, యుద్ధ వాతావరణం సృష్టించి ఇరుదేశాలకు ఆయుధాలు సరఫరా చేసి యుద్ధాలను ప్రోత్సహిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వైఖరిని ప్రపంచ దేశాలు ఖండించాలన్నారు.

అప్రజాస్వామికం.. దుర్మార్గం..

- భావప్రకటనా స్వేచ్ఛ హరించడమే..
- ప్రభుత్వ నిర్ణయం అమలు చేస్తే ఆక్రందన సభ పెట్టే పని మాకేంటి.?
- మామిడి రైతులతో చెలగాటం వద్దు..
- మామిడి రైతు సంఘం విజ్ఞప్తి.!



వ్యవసాయ మార్కెట్ కమిటీ,బంగారుపాళ్యం.

కార్యదర్శి
వ్యవసాయ మార్కెట్ కమిటీ,
బంగారుపాళ్యం.

విశాలాంధ్ర - చిత్తూరు : మామిడి రైతులు తమగోడును శాంతి యుతంగా, ప్రజాతంత్ర పద్దతుల్లో తెలియపరచు కొనేందుకు సైతం అవకాశం ఇవ్వక పోవడం అత్యంత దుర్మార్గమని, హేమమైన చర్య అని ఉమ్మడి చిత్తూరు జిల్లా మామిడి రైతు

2 లో

జాతీయ సమీక్షా సమావేశం విజయవంతం

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: భారత ప్రభుత్వ సహకార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 8-9, 2025 తేదీలలో తిరుపతిలోని హొటల్ తాజ్‌లో జాతీయ స్థాయి సమీక్షా సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం 'సహకార్ సే సమృద్ధి' "సహకారంతో

2 లో

అప్రజాస్వామికం.. దుర్మార్గం..

(మొదటి పేజీ తరువాయి) సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డా. టి. జనార్దన్, సి. మునీశ్వర్ రెడ్డి లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గత నాలుగు నెలలు గా తోతాపురి మామిడి సరఫరా చేసిన 50వేల మంది రైతుల బిల్లుల కోసం పడిగాపులు పడుతూ, తరచు శాంతి యుతంగా ఉధ్యమి స్తున్నా ప్రభుత్వం స్పందించక పోవడం దుర్మార్గం అన్నారు.రైతు సంఘం తరపున,, తామేమీ గొంతెమ్మ కోర్కెలు కోరలేదని,, జూన్ మొదటి వారంలో ఇద్దరు జిల్లా కలెక్టర్ లు,,(తిరుపతి, చిత్తూరు) ఇద్దరు ఎంఎల్ఎలు(చిత్తూరు, పూతలపట్టు) తో పాటు,, రైతు సంఘం నేతలు,, గుజ్జు ఫ్యాక్టరీ యజమానుల సమక్షం లో త్రైపాక్షిక కమిటీ తీసుకొన్న నిర్ణయం మేరకు తోతాపురి మామిడి కి(8+4)? 12 అమలు చేయమనే తాము గత నాలుగు నెలలు గా కోరుతున్నామని వారు తెలిపారు..ఈ విషయం లో, జిల్లా కలెక్టర్ లిఖిత పూర్వక ఉత్తర్వులు ఇచ్చారని,, తదుపరి, రాష్ట్ర వ్యవసాయ శాఖా మాత్యులు, అచ్చెన్నాయుడు,, చివరకు ఈ జిల్లా వాసి సియం సైతం పదే, పదే రూ.12 చెల్లిస్తామంటూ తరచు ప్రకటనలు చేసిన విషయం మరచారా అంటూ ప్రశ్నించారు..ప్రపంచ మామిడి దినోత్సవం రోజు (జూలై 22న) వందలాది రైతుల సమక్షం లో ఇద్దరు శాసన సభ్యులు,, ప్రభుత్వ నిర్ణయం దిక్కరిస్తే లైసెన్సు లు రద్దుచేయిస్తాం,,, పల్ప్ ఆమ్మనీయమని పలికిన మాటలు ఉత్తర ప్రగల్బాలేనానని వారు ఎద్దేవా చేశారు. కేవలం 80మంది లోపు వున్న, పల్ప్ యజమానులు, ర్యాంపునిర్వాహకుల అత్యాశ కోసం,, 50 వేల మంది రైతులన్యాయ మైన ప్రయోజనాలు తాకట్టు పెట్టడమంటే, రైతు వ్యతిరేక ప్రభుత్వం గా భావించాల్సి వస్తుందని వారు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా రైతులకు రావాల్సిన రూ.500 కోట్లు సత్వరం చెల్లించాలని అఖిల పక్ష పార్టీ ల తోడ్పాటు తో 15 తేదిన బంగారు పాళ్యం లో జరుగుతున్న ఆక్రందన సభకు, జిల్లా యంత్రాంగం,, శాసనసభ్యులు,, మద్దతు ఇవ్వక పోగా, సభకు అనుమతి నిరాకరించడ మంటే, ప్రభుత్వమే గుజ్జు యజమానుల సిండికేట్ కు తోడ్పాటు వుందని భావించాల్సి వస్తుందని వారు ఆరోపించారు..బంగారు పాళ్యం సభ (హాల్ మీటింగ్)అనుమతి నిరాకరిస్తే తాము ప్రత్యామ్నాయం గా రోడ్ పైనే నిర్వహించు కోవాల్సివస్తుందని తెలిపారు.. ఇప్పటి కైనా ప్రభుత్వం రైతు పక్షపాతిగా వ్యవహరించి (8+4) రూ.12 చొప్పున రైతుల ఖాతాల్లో వేస్తే ప్రభుత్వం నకు సహకరిస్తామని పేర్కొన్నారు..లేనిచో అక్టోబర్ 15 న ఆక్రందన సభ సందర్భంగా జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.

విజయవంతం

(మొదటి పేజీ తరువాయి) సుసంపన్నత" అనే తత్వంపై తన కట్టుబాటును మరింత పునరుద్ఘాటించింది.మొదటి రోజు కార్యక్రమాన్ని జ్యోతి ప్రదీప్తి, ఆంధ్రప్రదేశ్ సహకార, చారిటబుల్ సంస్థల రిజిస్ట్రార్ బాబు స్వాగత ప్రసంగంతో ప్రారంభించారు. అనంతరం సహకార మంత్రిత్వ శాఖ కార్యదర్శి డా.అశీష్ కుమార్ భూతాని ప్రధానోపన్యాసం ఇచ్చి, పీఏసీఎస్‌ల కంప్యూటరైజేషన్, డిజిటల్ సామర్థ్యాలు, బహుముఖ సేవల సరఫరా అంశాలపై సమగ్ర చర్చలు నిర్వహించారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2,021 పీఏసీఎస్‌లను డిజిటలైజ్డ్ ఈపాక్స్ గా మార్చిన ప్రగతిని ప్రదర్శించింది. ఏపీసిఓబి రాష్ట్ర సహకార శాఖ కలిసి ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్‌లో హార్డ్‌వేర్ కిట్లు, ఈఆర్పి సాఫ్ట్‌వేర్‌ను ప్రత్యక్షంగా చూపించారు. చిత్తూరు జిల్లా పీఏసీఎస్‌లకు ఈకేవైసీ ద్వారా సభ్యత్వ కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈసమావేశంలో పీఏసీఎస్‌లను క్యాష్‌లెస్ లావాదేవీలకు మార్చే వ్యూహాలు, పేపర్‌లెస్ వ్యవస్థలు, వన్-స్టాప్ సేవా కేంద్రాల ఏర్పాటు, 29,000 పీఏసీఎస్‌ల ధాన్య నిల్వ ప్రణాళిక, గ్రామీణ పాల, మత్స్య సహకార సమాఖ్యల బలోపేతం వంటి అంశాలపై చర్చలు జరిగాయి.రెండవ రోజు ఫీల్డ్ సందర్శనలో సిక్కిం రాష్ట్ర సహకార శాఖ బృందం పీఏసీఎస్‌లను సందర్శించి, ఈకేవైసీ నమోదు, రుణ పంపిణీ, హార్డ్‌వేర్ కిట్లను పరిశీలించారు. రైతులు మరియు సిబ్బందితో టెక్నాలజీ వినియోగం, సభ్య కేంద్రిత విధానాలపై చర్చలు సాగాయి. ఈసమావేశంలో జాతీయ సహకార డేటాబేస్‌ను క్రమం తప్పకుండా నవీకరించాల్సిన అవసరం, లిక్విడేటర్లు, ఆర్బిట్రేటర్లను కేంద్ర ప్యానెల్‌లకు నామినేట్ చేయడం, ఎన్సిడిసి ద్వారా 20% లబ్ధిదారుల వాటాను ధాన్య నిల్వ ప్రాజెక్ట్ విస్తరణకు వినియోగించడం వంటి ముఖ్య సూచనలు ఇవ్వబడ్డాయి. డా. అశీష్ కుమార్ భూతాని రాష్ట్ర సహకార శాఖలు, ఏపీసిఓబి, తిరుపతి జిల్లా యంత్రాంగాన్ని ప్రశంసించారు. జాతీయ సహకార సర్వేలు, డేటాబేస్ నవీకరణలు, వ్యాపార చైతన్యం, ఆర్బిట్రేషన్ బలోపేతం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల సహకార శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలు, కమిషనర్లు, రిజిస్ట్రార్లు, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి, అడిషనల్ రిజిస్ట్రార్లు ఎన్.వి.ఆర్. ఆనందబాబు, గౌరీ శంకర్, జాయింట్ రిజిస్ట్రార్లు శ్రీలక్ష్మి, చిత్తూరు, తిరుపతి డీసీఓలు లక్ష్మీ, నాగవర్ధన, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

శ్రీ కట్ట పుట్టాలమ్మ ఆలయ హుండీ లెక్కింపు



విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట మండలం కరకంబాడి చెరువు కట్ట కింద వెలసిన శ్రీ కట్ట పుట్టాలమ్మ కు భక్తులు హుండీలో సమర్పించిన కానుకలను గురువారం ఆలయ కమిటీ చైర్మన్ పాడి రాజేంద్ర, పంచాయతీ కార్యదర్శి ఎం జి రమేష్ బాబు ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. హుండీ లెక్కింపు ద్వారా భక్తులు సమర్పించిన కానుకలు రూ.8 లక్షల 360 ఉన్నట్లు తెలిపారు. పాడి రాజేంద్ర మాట్లాడుతూ భక్తులు ఎంతో నమ్మకంతో సమర్పించిన కానుకలను ఆలయ అభివృద్ధి కోసం మరియు మెరుగైన సౌకర్యాల కోసం వినియోగిస్తామని తెలిపారు.

ఉచితాలపై పెట్టే శ్రద్ధ..

విద్య, వైద్యంపై పెట్టండి

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలో కొంతకాలంగా పీహెచ్సీ డాక్టర్లు సమ్మెలో ఉన్నారు. ఈ కారణం చేత పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్లు ఇతర వైద్య రంగానికి సంబంధించిన ఎలిజిబులిటీ కలిగిన వైద్యాధికారులు రంగంలోకి దిగి ప్రజలకు సేవలు అందిస్తున్నారు.డాక్టర్లు ఎందుకు సమ్మె చేస్తున్నారు అని వాకాబు చేయగా, ఎంబీబీఎస్ పూర్తి చేసిన వారు పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయదలచితే 30% రిజర్వేషన్ ఇదివరకు ఉండేదని దాన్ని 15% కి తగ్గించారని,18 సబ్జెక్టులు ఉండగా ఆరు సబ్జెక్టులకు మాత్రమే ఆ రిజర్వేషన్ వర్తించే విధంగా చేశారని,కేరళలో 50% తమిళనాడులో 40% కర్ణాటకలో 30% రిజర్వేషన్ ఇస్తుండగా తమకు మాత్రం ఇలా చేయడం సబబు కాదని, ప్రభుత్వ వైద్య సంస్థలలో ఐదు సంవత్సరాలకు ఒకసారి ప్రమోషన్లు ఇస్తున్నారని, తమ వైద్య రంగంలో డాక్టర్లకు మాత్రం అనేక సంవత్సరాల నుండి ప్రమోషన్ లేక ఉన్న ఉద్యోగంలోనే రిటైర్డ్ అయిపోవలసి వస్తున్నదని,తమకు కూడా ప్రమోషన్లు ఇవ్వాలనేది వారి వాదన,ట్రైబల్ అలవెన్సులు, నోషనల్ ఇంక్రిమెంట్లు, 104 లో పనిచేసే వారికి కల్పించాల్సిన సౌకర్యాలను కల్పించడం లేదని వారు తెలియజేస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్నటువంటి ఎంబిబిఎస్ డాక్టర్లు సమ్మె చేయడం వలన ప్రత్యామ్నాయంగా ఎంబిబిఎస్ చేసి పోస్ట్ గ్రాడ్యు యేషన్ చేస్తున్న డాక్టర్లను పీహెచ్సీలకు పంపించి వాళ్ళ సేవలను అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది.ఈ క్రమంలో నే బైరెడ్డిపల్లి మండలంలోని తీర్థం పిహెచ్సి బైరెడ్డిపల్లి పీహెచ్సీలలో జిల్లా రెసిడెన్స్ ప్రోగ్రాం ద్వారా డాక్టర్లను వేయడం జరిగినది. జిల్లా లోని కొన్ని పీహెచ్సీలలో డాక్టర్ల సమ్మె వలన ప్రత్యా మ్నాయంగా స్టాఫ్ నర్సులే వైద్యం చేస్తున్నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది. ఇది ఇలా ఉండగా ప్రభుత్వ బడులలో కళాశాలలో ప్రాథమికంగా విద్యను బోధించే ఉపాధ్యాయులు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.ఈ క్రమంలో కొన్ని పాఠశాలలలో ఉపాధ్యాయుల కొరత సంవత్సరాల పొడుగునా ఉన్నది .డీఎస్సీ వలన భర్తీ కావలసిన ఉపాధ్యాయ పోస్టులు ఇంకా భర్తీ కాకపోగా కొన్ని ప్రభుత్వ కళాశాలలో కూడా సంబంధిత సబ్జెక్టులకు అధ్యాపకులు లేరు. దీనివలన విద్యార్థులు అన్ని సబ్జెక్టులలో మంచి మార్కులు వచ్చినా,కొన్ని సబ్జెక్టులలో తక్కువ మార్కులు రావడమే కాక ఫెయిల్ కూడా అవుతున్నారు.దీనివలన ప్రభుత్వ కళాశాలలు పాఠశాలల్లో ఉత్తీర్ణతా శాతం తక్కువగా నమోదు అవుతున్నది.అడ్మిషన్లు కూడా తగ్గుతున్నవని ఉపాధ్యాయులే బాహాటంగా తెలియజేస్తున్నారు. ఈ క్రమంలోనే కమ్మనపల్లి మోడల్ స్కూల్ నందు గత కొన్ని సంవత్సరాలుగా కెమిస్ట్రీ లెక్చరర్ లేని కారణ ంగా ఉపాధ్యాయులు విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకో లేకపోతున్నారని, వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్‌గా ఒక అధ్యాపకుడిని డబ్బులు ఇచ్చి నియమించుకునే క్రమంలో సంబంధిత విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యామ్నాయంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఇప్పటివరకు 640 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉన్నటు వంటి ఈ ప్లస్ టు కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ పోస్ట్ లేదని విద్యార్థు లు తెలియజేస్తున్నారు.సంవత్సరాల పొడవునా ఉపాధ్యా యులు లెక్చరర్లు లేని కారణంగా పిల్లలకు ఆ సబ్జెక్టును బోధించే వారు లేక ఏ విధంగా విద్యార్థులు విద్యను అభ్యసించి ముందుకు సాగుతారు అనే విషయాన్ని విద్యాశాఖ వారు ఆలోచించాలి.ఈ విషయమై సంబంధిత జిల్లావిద్యాశాఖ అధికారిని వివరణ కోరగా,వారం రోజు లలో బైరెడ్డిపల్లి మోడల్ స్కూలు నకు కెమిస్ట్రీ లెక్చరర్ ను పంపు తామని హామీ ఇవ్వడం జరిగినది.మౌలిక వసతులైన విద్యా వైద్య రంగాలను ముందుకు తీసుకెళ్లవలసిన బాధ్యత ప్రభుత్వం ది అదే విధంగా ప్రభుత్వం చే నియమంపబడిన అధికారులదే కాబట్టి సంబం ధిత విద్యాసంస్థలలో వెలితిగా మిగిలి ఉన్న ఉపాధ్యాయ,అధ్యాపకు లను సకాలంలో నియమించి విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తుకు బాట లువేయవలసినదిగా విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజేస్తున్నారు.

అంగన్వాడీల బలోపేతానికి మరిన్ని చర్యలు

-ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి హామీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అంగన్వాడీలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. గురువారం శ్రీకాళ హస్తి పట్టణంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అంగ న్వాడీల నిర్వహణ బాగుందని... స్థూలకాయ నివారణ, చక్కెర, నూనె వినియోగం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, బాల్యదశ సంరక్షణ తదితర అంశాలను ఆయన ప్రస్తావించారు. అంగన్వాడీలను మరింత బలోపేతం చేస్తే మంచి పౌరులు తయారవుతారని, ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. తల్లిదండ్రులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. టీడీపీ నాయ కులు మునిరాజా నాయుడు, చెంచయ్య నాయుడు, జయ చంద్ర నాయుడు, రవీంద్రనాథ్ రెడ్డి, కన్నలి ప్రతాప్ రెడ్డి , అర్చన మునిరత్నం, సీడీపీవో శాంతిదుర్గ, ఎంపీడీవో, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, మహిళా సంరక్షక కార్య దర్శులు, అంగన్వాడి కార్యకర్తలు అధికా రులు, సిబ్బంది తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి భద్రత ఆరోగ్యకర జీవనశైలి

విశాలాంధ్ర - పెద్దపంజాణి : సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమము లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఆరోగ్య సేవలు జీవిత ఆరోగ్య భీమా విభాగం లో తగ్గుదల" పై అందరు పంచాయతీ సెక్రటరీ లు ఎన్ ఆర్ ఈ జిఎస్ టెక్నికల్ అసిస్టెంట్ లు ఫీల్డ్ అసిస్టెంట్ లు, ఏ ఎన్ ఎంలు, జి ఎం ఎస్ కె లు, సచివాలయ సిబ్బందితో సమావేశము నిర్వహించిన పిదప పెద్దపంజాని పి హెచ్ సి సెంటర్ నందు వైద్య సిబ్బందితో కలసి ర్యాలీ నిర్వహించిన పెద్దపంజాని ఎంపీడీఓ బాలాజీ జి.ఎస్.టి అధికారులు ఎన్ హేమంత్ కుమార్, డి. రవీంద్ర, డి. సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ భారత ప్రభుత్వం జివిస్టి 2.0 సంస్కరణలు తీసుకొచ్చినదని, ఇది ప్రజలకు నేరుగా లాభం చేకూర్చే పెద్ద మార్పు అని మందుల ధరలు తగ్గించటం, ఆరోగ్య సేవలు చౌకగా చేయటం, ప్రతి కుటుంబం భీమా సౌకర్యాన్ని పొందేలా చూడటం దీని యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. ఈ జీఎస్టీ సంస్కరణల వలన ప్రజ లకు ప్రాణ రక్షక మందులు, ఆరోగ్య భీమా తీసుకోవడం చాలా సులభతరం అవుతుందని ప్రతి ఒక్క కుటుంబము మందులపై తగ్గింపును, అలాగే అరుదైన వ్యాధులు, అవయవ మార్పిడి వంటి చికిత్సలలో ఉపయోగించే 36 ప్రాణ రక్షక మందులపై పూర్తిస్థాయిలో జీఎస్టీ ని రద్దు పరిచిందని తెలిపారు. ఈ కార్యక్రమం నందు వీరితో పాటు వీరపల్లి ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం,అగ్రికల్చర్ ఆఫీసర్ హేమలత, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ఏపీఓ మురుగేష్, వెలుగు ఏటీఎం నీరజ, గోపాల్ రెడ్డి మండల సమాఖ్య అధ్యక్షురాలు సునంద, ఇన్సూరెన్స్ అధికారి శ్రీనాథ్, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొనినారు.

పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

విశాలాంధ్ర– వెదురుకుప్పం: రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ,రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా పాడి పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని సంతబైలు గ్రామంలో నిర్వ హించినట్లు పచ్చికాపల్లం పశువైద్యశాల వైద్యులు రాజేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు శాస్త్రీయ యాజమాన్య పద్ధతుల ద్వారా పశువులను రోగాల బారిన పడకుండా చూడాలన్నారు.నట్టల నివారణ,పశువ్యాధి నివారణ పరీక్ష లు,గాలికుంటు వ్యాధి నివారణ చర్యలపై పశుగణాభివృద్ధి సంస్థ నుండి వచ్చిన డా యశోద అవగాహన కల్పించారు. 20,000/- రూపాయలు విలువ చేసే మందులు,మినరల్ మిక్చర్ను కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పుత్తూరు డివిజన్ ఉప సంచాలకులు డా గోవిందయ్య ఉచితంగా అందచేసారు.ఈ కార్యక్ర మంలో సంతబైలు సర్పంచ్,పశువైద్య సిబ్బంది గణేష్,రామదాస్,కావేరి మరియు పాడిరైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు దళిత హక్కులను కాపాడాలి

– ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సువర్ణ రాజు

విశాలాంధ్ర – పుంగనూరు: పట్టణంలోని జడ్పీ బంగ్లా నందు ఎస్సీ ఎస్టీ ప్రజా సంఘాలతో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సువర్ణ రాజు గురువారం రోజున సమావేశం కావడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ ల హక్కులను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు అధికార పార్టీలో ఉన్న ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్ల ప్రకారం పదవులు అప్పజెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు అయ్యి పరిశ్రమల్లో ఆ స్థానిక ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించి ఉద్యో గాలు ఇవ్వాలని కోరుతు న్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల సంక్షేమం కోసం నిధులు కేటాయించాలని కోరుతున్నామ న్నారు. మరి పుంగనూరు ప్రాంతంలో దళితులు మరణిస్తే వేసుకోవ డానికి స్మశాన వాటికలు కొరత ఉందని మా దళిత సోదరులు తెలియ జేస్తున్నారన్నారు. సంబంధిత అధికారులు దళితుల కోసం స్మశాన వాటికలను వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు దళిత వాడలలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి ఆరోగ్యంగా ఉండే విధంగా చూడాలన్నారు ప్రధానంగా పట్టణ పరిధిలో ఉన్న శివప్రసాద్ డాక్టర్ తన వైద్యశాల నందు వైద్యం విక సించి సుమారు 35 మంది వరకు గతంలో చనిపో వడం జరిగిందని మా దళిత సోదరులంతా జిల్లా వైద్యాధికారికి పలు మార్లు ఫిర్యాదు చేసిన ఏమాత్రం ఆ వైద్యశాలపై చర్యలు చేపట్టలేదు అన్నారు ఇదేవిధంగా ఉంటే జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజా సంఘాలతో కలిసి ఆ వైద్యశాలను ముట్టడించడం జరుగుతుందన్నారు ఇప్పటికైనా ఆ వైద్యశాలపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అనంత రం ఎస్సీ ఎస్టీ ప్రజా సంఘాల అంతా కలిసి రాష్ట్ర అధ్యక్షులు సువర్ణ రాజును ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు రాజు చిన్న రాయుడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు మునీంద్ర నాయక్ బిజెపి నాయకులు నరసిం హులు ఆయుబ్ ఖాన్ కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోను పరిశీలించిన ఆర్టీసీ ఎండి ద్వారక తిరుమలరావు

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణ పరిధిలో ఉన్న ఆర్టీసీ డిపోను గురువారం రోజున ఆర్టీసీ ఎండీ ద్వారకాతిరుమలరావు పరిశీలించడం జరిగింది అనంతరం డిపో అధికారులతో ఆర్టీసీ అభివృద్ధిపై చర్చించి సలహాలు సూచనలు చేయడం జరిగింది డిపో లాభసాటి కోసం ప్రతి ఒక్క ఉద్యోగి తన సొంత సంస్థ లాగా పని చేయాలని సూచించడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత పథకాన్ని సక్రమంగా అమలు చేస్తున్నారని కితాబు ఇవ్వడం జరిగింది ఈపథకం ప్రారంభమైనప్పుడు 40 శాతం మహిళలే బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తుంటే ఇప్పుడు 75% వరకు ప్రయాణిస్తున్నారని పేర్కొన్నారు ఈ డిపో నుండి తమిళనాడు కర్ణాటక కు సర్వీసులు ఏర్పాటు చేయాలని సూచనలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర – కార్వేట నగరం : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతు ందని మైనారిటీ నాయకుడు దంక నియాజ్ అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు అదనంగా అన్న క్యాంటీన్లు, ఆటో డ్రైవర్లకు నగదు అందించారని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ విప్ శాసనసభ్యులు డాక్టర్ థామస్ ఆదేశాలతో మండలంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ చొరవతో 16,347 మందికి డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజల మన్ననలు పొందు సున్నా ఏకైక సీఎం చంద్రబాబు నాయుడు నాయుడు అని పేర్కొన్నారు.

ఆగమోక్తంగా గురుదక్షిణామూర్తికి ప్రత్యేకపూజలు

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురుదక్షిణామూర్తికి గురు వారం ఆగమోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గురు దక్షిణా మూర్తికి పలు రకాల అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర – గూడూరు : గూడూరు పట్టణము లోని సరస్వతి శిశుమందిర్ లోని 178 మంది విద్యార్థులకి శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ 10వ తరగతి విద్యార్థులు , యాజమాన్యం విద్య కిట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్రీ గాయత్రి స్కూల్ కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి మట్లాడుతూ సేవా కార్యక్రమలలో భాగముగా విద్యార్థులకు సేవా దృక్పథం పెంపొందించాలనే లక్ష్యం తో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు మల్లికార్జున్, సుప్రజ,రేవంతి, రజని,మస్తాన్బీనాసిర,హరిత , విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి పట్టణంలో పేట్రేగిపోతున్న గంజాయి ముఠా

- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శ్రీరాములు డిమాండ్

- కార్మికుల అడ్డాల వద్ద కానిస్టేబుల్ ద్వారా రక్షణ కల్పించాలి

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : పట్టణంలో ఈరోజు ఉదయం స్వర్ణముఖి నది వంతెన వద్ద భవన నిర్మాణ కార్మికులపై కొంతమంది గంజా ముఠా వ్యక్తులు దాడి చేసి కార్మికులను తీవ్రంగా గాయపరిచారని సదరు గంజాయి ముఠా వ్యక్తులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శ్రీ రాములు డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలో నేటి ఘటనే కాకుండా అనేకమార్లు భవన నిర్మాణ కార్మికులపై దాడులు జరిగాయని సదరు దాడులకు పరోక్షంగా పెద్ద మేస్త్రీలు కూడా కారణం అవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా కార్మికులపై దాడి అమానుషమని, ఇటువంటి ఘటనలు జరుగుతున్నా కూడా పోలీసులు చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని, వెంటనే సదరు గంజాయి ముఠా పై క్రిమినల్ కేసులు నమోదు చేసి భవన నిర్మాణ కార్మికులకు రక్షణ కల్పిం చాలని కోరారు.కూలి నాలి చేసుకునే బ్రతికే భవన నిర్మాణ కార్మికులపై ఇటువంటి దాడులు రోజురోజుకు పెరిగిపోయి వారి కుటుంబాలను తీవ్రంగా ఇబ్బంది పెడతా యని ఆ పూటకు సంపాదించుకునే వారి బ్రతుకులు దుర్భరంగా తయారవుతు న్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రతిరోజు ఉదయం కూలి కోసం కార్మికులు ఎదురుచూసే అడ్డాల వద్ద ఒక కానిస్టేబుల్ ఏర్పాటు చేయడం ద్వారా రౌడీ మూకల భారి నుంచి కార్మికులను కాపాడాలని వారు పోలీసు అధికారులను కోరారు.

బాత్రూంలో పడి విద్యార్థికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర – చౌడేపల్లి : మండలం దుర్గ సముద్రం పంచాయతీ బుటకపల్లిలో గురువారం ఆడుకుంటూ బాత్రూంలో పడ్డ మూడవ తరగతి విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. చౌడేపల్లి ఎస్ఐ నాగేశ్వరరావు కథనం మేరకు.. బుటకపల్లిలో ఓ ఆలయం సమీపాన ప్రత్యేక పూజలు జరుగుతుండగా విద్యార్థి ప్రదీప్(10) ఆడుకుంటూ గోడ ఎక్కాడు. ప్రమాదవశాత్తు కాలుజారి బాత్రూంలో పడడంతో అప్పటికే పగిలి ఉన్న టైల్స్ కడుపులో గుచ్చుకుని పేగులు బయటకు వచ్చాయని తెలిపారు. బాధితుడిని వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి అక్కడ నుంచి రుయాకు వెళ్లాలని రెఫర్ చేశారు. కేసు దర్యాప్తులో ఉందని ఎస్ఐ చెప్పారు.

అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వారిపై కఠినచర్యలు చేపట్టాలి

- ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

విశాలాంధ్ర – గూడూరు: చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ గూడూరు పట్టణంలోని స్థానిక టవర్ క్లాక్ సెంటర్ వద్ద ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో దళితులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు.. ఈనిరసన కార్యక్రమంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ , మాజీ మంత్రి పరసా రత్నం పాల్గొన్నారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం దళితులకే కాదు యావత్ భారతానికి నాయకుడన్నారు...ఏ ధైర్యంతో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టారో అర్థం కావడం లేదని తెలిపారు...గత ప్రభుత్వంలో 56 వేల మంది దళితులపై అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు...కల్తీ మద్యం తాగి చనిపోయిన వారిలో ఎక్కువ సంఖ్య దళితులే ఉన్నారన్నారు...దళితవాడలను ఎమ్మెల్యేలు సందర్శించాలన్న ప్రతిపాదనను పెట్టింది చంద్రబాబు అని గుర్తు చేశారు....వైసీపీ హయాంలో దళితులపై అక్రమ కేసులు బనాయించారన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారి.బాబు, రాజేంద్ర,రఘు,మాల మహానాడు అధ్యక్షుడు రాజా, రమేష్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఏసుపాక పెంచలయ్య, అరవపార్వతయ్య, చిల్లకూరు, కోట,వాకాడు, చిట్టమూరు మండలాల ఎస్సీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఐఏఎస్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయం స్వచ్ఛ కార్యాలయంగా రాష్ట్రస్థాయి అవార్డు అందు కుంది. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కడ) ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న సందర్భంగా గురువారం కుప్పం కడ కార్యాలయంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ ఐఏఎస్ ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, కడ అభివృద్ధి కమిటీ రాజకీయ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, కడ అభివృద్ధి కమిటీ రాజకీయ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలు మేరకు వికాస్ మర్మత్ ఐఏఎస్ నియోజకవర్గం అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని, కుప్పం ప్రాంత అభివృద్ధికి ఆయన అహర్నిశలు పనిచేస్తూ ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేసి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ తెదేపా మైనార్టీ విభాగ అధ్యక్షులు జాకీర్, మైనార్టీ నేత ఫైరోజ్, మాజీ ఎంపీటీసీ ఉమాపతి లు పాల్గొని వికాస్ మర్మత్ ను సన్మానించారు.

గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి

- జనసేన కార్యకర్తలకు ఎమ్మెల్యే హామీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలం పొయ్య గిరిజనుల సమస్యలను పరిష్కరిస్తానని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి జనసేన కార్యకర్తలకు హామీ ఇచ్చారు. జనసేన కార్యకర్తలు గురువారం ఎమ్మెల్యేను కలిసి పొయ్య గిరిజనుల సమస్యలపై వివరించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంతేగాకుండా అధికారులతో ఫోన్లో సంప్రదించారు. బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పిస్తానని... వారి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చంద్రశేఖర్, చిరంజీవి, తేజ, శీను, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొమ్మన సుందరయ్య వర్ధంతి

విశాలాంధ్ర - తడ : తడ మండల వాసి మత్స్యకార నాయకుడు స్వర్గీయ బొమ్మన సుందరయ్య 17వ వర్ధంతిని తడ మండలంలో ఘనంగా నిర్వహించారు. సుందరయ్య స్వగ్రామమైన వాటం బెడు లో ఆయన శిలా విగ్రహానికి కుటుంబ సభ్యులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు . తడ కండ్రిగ బజారు కూడలి నందు సుందరయ్య వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించగా స్థానిక శాసనసభ్యులు నెలవల విజయశ్రీ ముఖ్యఅతిథిగా పాల్గొని సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ఆమె మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం నుండి సుందరయ్య పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషి చేశారని మత్స్యకారుల అభివృద్ధి కొరకు పాటుపడిన వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి , మాధవ నాయుడు, బొమ్మన కుటుంబ సభ్యులు బొమ్మన పళని, బొమ్మన శ్రీధర్ ,బొమ్మన ఏకాంబరం స్థానిక నాయకులు పూడి సెల్వం సుదర్శన్ రావు టీ కే శ్రీనివాసన్, నీలకంఠం, సుధాకర్, రవి, భాస్కర్ స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గుంట ఆక్రమణ దారులపై కొరడా

విశాలాంధ్ర-రేణిగుంట: కరకంబాడి రెవెన్యూ గ్రామం చెన్నయగుంట ప్రాంతంలో గత మూడు సంవత్సరాలుగా గుంట స్థలాన్ని ఆక్రమించి షెడ్లు నిర్మించినట్లుగా తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి గురువారం తెలిపారు. ఆయన స్వయంగా ఆ స్థలాన్ని పరిశీలించగా గుంట భూమిలో అనధికారికంగా నిర్మాణాలు చేపట్టినట్లు గుర్తించామన్నారు. ఆక్రమణ దారులు ఏ విధమైన ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టినట్లు విచారణలో తేలిందని తెలిపారు. దీనికి సంబంధించి నోటీసులు జారీ చేసి తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు

పోషణ్ మా కార్యక్రమం ఉన్నతమైనది

- రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు షేక్ రోఖయా బేగం

విశాలాంధ్ర -చిత్తూరు: స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌తో పాటు 8వ రాష్ట్రీయ పోషణ్ మాహ్‌ను 2025 సెప్టెంబర్ 17న ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు షేక్ రోఖయా బేగం పేర్కొన్నారు, స్థానిక చిత్తూరు పట్టణంలోని కొంగారెడ్డిపల్లి నందు గవర్నమెంట్ ఐటి సమీపంలో, సిడిపిఓ కార్యాలయము నందు పోషణ్ మాహ్‌ను 2025 కార్యక్రమంలోపాల్గొన్నారు ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా శిశు సంక్షేమ శాఖ పిడి వెంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.ఈసందర్భంగాసభ్యురాలు మాట్లాడుతూ ఆరు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నపిల్లలు,కౌమారదశలో ఉన్న బాలికలు, గర్భిణీ స్త్రీలు పాలిచ్చే తల్లులను లక్ష్యంగా చేసుకుని, ఈ కార్యక్రమం అమల లో భాగంగా ప్రతి అంగన్వాడి కేంద్రాల లో మంచి పౌష్టి ఆహారాన్ని పంపిణీచేయుచున్నామని తెలిపారు గర్భిణీలు, పాలు ఇచ్చేతల్లులు,, మహిళలు పూర్తి స్థాయి లో పోషకాలు అందే ఆహారం తీసుకోవాలని,, తద్వారా ఆరోగ్య కరమైనా పిల్లలు పుట్టి రేపటి రాబోయే రోజుల్లో బావి భారత పౌరులు అవుతారని పేర్కొన్నారు అనంతరం పిడి వెంకటేశ్వరి మాట్లాడుతూ చిత్తూరు జిల్లా లో అన్నీ చోట్ల చక్కగా పోషణ మహ కార్యక్రమం ద్వారా చక్కటి అవగాహనా అందుతుంది అని, కాబోయే తల్లులు మంచి పోషకాహారం తీసుకుంటూ అనిమియా బారిన పడకుండా ఆహ్లాదకరమైనా, పరిస్థితులు కల్పించుకోవాలి అని చెప్పారు.పోషణ్ మా కార్యక్రమం లో భాగంగా గర్భిణీ లకు శ్రీ మంతం చంటి బిడ్డలకు అన్న ప్రాసన పోషకహర ప్రదర్శన వంటి కార్యక్రమాలు అతిథులుపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుగుణ కుమారి, డిసిపిఓ సుబ్రహ్మణ్యం, ఐ సి డి ఎస్ సూపర్ వైజర్స్,అంగన్వాడీ వర్కర్స్. హెల్పర్స్ గర్భిణీ లు తదితరులు పాల్గొన్నారు.

కళాశాలకు వెళుతూ.. తిరిగిరాని లోకాలకు

విశాలాంధ్ర -వరదయ్యపాలెం : రైలుప్రమాదంలో విద్యార్థి సంతోష్ దుర్మరణం. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం.వరదయ్యపాలెం బజారు వీధిలో పోలీస్ స్టేషన్ సమీపంలో గల కృష్ణవేణి మినుకు పరంధామయ్య (చెన్నవారి పాలెం) దంపతుల ద్వితీయ కుమారుడు ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థి సంతోష్ (18)రైలు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. ఈ దుర్ఘటన ఆ తల్లిదండ్రులకు తీరని కడుపు కోత మిగిల్చగా, గ్రామంలో విషాదాన్ని నింపింది దసరా సెలవుల అనంతరం గురువారం ఉదయం నెల్లూరు కళాశాలకు తన స్నేహితులతో కలిసి తడ నుంచి రైలులో బయలుదేరిన సంతోష్ మార్గ మధ్యలో నాయుడుపేట వద్ద రైలు నుంచి కింద పడి అక్కడిక్కడే దుర్మరణం చెందాడు. ఈ విషాద వార్త విన్న తల్లిదండ్రుల ఆర్త నాదాలు అందరిని కలచివేసింది. తమ కళ్ళముందే సంతోష్రక్తమడుగులోదుర్మరణంకావడంతోస్నేహితులుసైతంకన్నీటిపర్యంతమైనారు.

మహతి ఫౌండేషన్ వారిచే గర్భిణీలకు పౌష్టికాహారం అందజేత

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గర్భిణీ స్త్రీలను సంబంధిత ఆరోగ్య శాఖ ఏ ఎన్ ఎం లచే పరీక్షలు నిర్వహించి, మందులను ఇవ్వడం జరిగినది. అనంతరం డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి ద్వారా గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించడం జరిగినది.ఈ సందర్భంగా పీహెచ్సీకి వచ్చినటువంటి గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మహతి ఫౌండేషన్ కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి పాఠశాలల్లో బోధనేతర పనులు బహిష్కరణ

విశాలాంధ్ర - పెద్దపంజాణి : ప్రభుత్వ పాఠశాలల్లో రేపటి నుంచి బోధనేతర పనులను బహిష్కరిస్తున్నట్లు పెద్ద పంజాణి మండల విద్యాశాఖ అధికారులకు మండల ఫ్యాప్టో నాయకులు ఈరోజు మెమరాండం అందజేశారు. రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు ఈనెల 10వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బోధనేతర పనుల బహిష్కరణ అమలు చేస్తున్నట్లు ఫ్యాప్టో నాయకులు తెలిపారు.ఇటీవల కాలంలో పాఠశాలల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న కర్మయోగి. విద్యా శక్తి , సాస, జీఎస్టీ పై ప్రచారం, మూల్యాంకన బుక్ లెట్స్, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర,, రకరకాల యాప్స్ వంటి కార్యక్రమాల వల్ల పాఠశాలలో పిల్లలకు సరైన విద్య అందించలేక పోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు విద్య బోధించడం తప్ప ఇతర పనులకు ఉపాధ్యాయులను ఉపయోగించరాదని డిమాండ్ చేశారు. ఇటీవల విజయవాడలో జరిగిన ధర్నా కార్యక్రమంలో అన్ని సంఘాలు కలిసి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టోపెద్దపంజాణి మండల నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

విశాలాంధ్ర - పెద్దపంజాణి : పాఠశాలల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని గురువారంపి ఎంపీడీవో బాలాజీ ఉపాధ్యాయులకు సూచించారు వారు మాట్లాడుతూ భారీగా వర్షాలు కురుస్తుండటంతో వాగులు వంకలు చెరువులు, కుంటల వద్దకి వెళ్లి ప్రమాదాల బారిన పడకుండా విద్యార్థులకు తగిన సూచనలు ఇవ్వాలని, పాఠశాల పరిసరాలలో నాసిరకాల తిరుబండారాల అమ్మకాలను నివారించాలని, పాఠశాలల వద్ద నిర్మాణాలు ఏవైనా జరుగుతున్నట్లయితే అలాంటి చోట ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రెడ్ రిబ్బన్ ఏర్పాటు చేయాలని, విద్యార్థుల సంరక్షణ పట్ల అప్రమత్తంగా ఉండాలని పాఠశాలల హెడ్మాస్టర్ తో నిర్వహించిన ఆన్లైన్ టెలి కాన్ఫరెన్స్లో ఎంపీడీవో బాలాజీ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గోపాలు రెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత ప్రాథమిక పాఠశాలల హెడ్మాస్టర్స్ పాల్గొన్నారు.

వన సంరక్షణ సమితులను యాక్టివేట్ చేయండి

-ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి రిజర్వు ఫారెస్ట్ పరిధిలో నడుస్తున్న మన సంరక్షణ సమితిలను యాక్టివేట్ చేయాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అటవీ శాఖా అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన స్థానిక అటవీ శాఖా కార్యాలయాన్ని సందర్శించారు. అడవుల సంరక్షణకు సంబంధించి శ్రీకాళహస్తి అటవీ శాఖ తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చోట వన సంరక్షణ సమితి కమిటీలను ఏర్పాటుచేసి అడవుల సంరక్షణ పచ్చదనం పెంపుపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం సింహాచల కండ్రిగ రిజర్వ్ ఫారెస్ట్ భూ వివాదంపై ఎఫ్ఆర్వో లోకేష్ తో చర్చించారు. రైతులు కోర్టుకెళ్లి స్టేటస్కో తెచ్చుకోవడంతో సమస్య పెనంపై నుంచి పొయ్యిలోకి వచ్చిందని అన్నారు. రెండు రోజుల్లో సింహాచల కండ్రిగకే వెళ్లి వివాదానికి పరిష్కారం ఆలోచిద్దామని సూచించారు. సింహాచల కండ్రిగ వద్ద వర సంరక్షణ సమితి కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పలువురు టీడీపీ నేతలు, రిటైర్డ్ ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఆర్వో వాటర్ వితరణ

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని కోగిలి జయరామిరెడ్డి సేవా సంస్థ కోటపోలూరు సహకారంతో గురువారం సూళ్లూరుపేట లో రైల్వే గేటు సమీపము నందు గల ప్రభుత్వ ఎంపీపీ స్కూలు నందు పిల్లలకు అవసరమైన త్రాగునీరు ఆర్వో వాటర్ సిస్టంను కాసింఖాన్ కండ్రిగ వాస్తవ్యుడు చిల్లకూరు కోదండరామిరెడ్డి (శ్రీ బాలాజీ రెనిబుల్స్ తిరుపతి) మన సంస్థ తరఫున పాఠశాలకు వితరణ చేయడం జరిగింది అలాగే ఆట వస్తువులు వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సునీల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి సంస్థ అధ్యక్షుడు కోగిలి సురేష్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు నవులూరు శ్రీనివాసరావు, నారపరెడ్డి ఉదయ్ కుమార్, వేలూరు మోహన్, పృధ్వి, చిల్లకూరు తేజ రెడ్డి పాల్గొన్నారు.

రెండు స్కూటర్లు ఢీ.. యువకుడు మృతి

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండల పరిధిలోని కాండ్ర వెందోడు రోడ్డులో ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన డంతో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ కథనం మేరకు బాలాయపల్లి మండలం గొట్టిపాడు గ్రామానికి చెందిన జస్వంత్ (23) అనే యువకుడు గూడూరులోని హెచ్‌డిబి ఫైనాన్స్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో విధుల్లో భాగంగా గూడూరుకు బైక్ లో వస్తుండగా, అదే మార్గంలో కాండ్ర నుండి వెందోడు వైపు బైక్ పై వెళ్తున్న వ్యక్తి ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో హెచ్‌డిబి ఫైనాన్స్ కంపెనీలో పనిచేస్తున్న యువకుడు జస్వంత్ అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరికి గాయాలవగా గూడూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారన్నారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ముక్కంటి సేవలో తణుకు ఎమ్మెల్యే

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం తణుకు శాసనసభ్యులు రాధాకృష్ణ కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా ముక్కంటి శేషవస్త్రంతో సన్మానించి... స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మండల్ మీట్.. బాయ్ కాట్...

- కూటమి నాయకుల హుకూం లకు తలొగ్గుతున్న కార్యదర్శులు..
- సర్పంచులకు రావాల్సిన బకాయిలు చెల్లించాకే సమావేశం నిర్వహించాలి
- సర్పంచులు, ఎంపిటిసిలు సభ నుండి వాకౌట్... ఎంపీపీ...

విశాలాంధ్ర-వి.కోట: మండలంలో గురువారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశాన్ని మండల ఎంపీపీ యువరాజ్ బాయ్ కాట్ చేశారు. ఎంపీపీని అనుసరిస్తూ సర్పంచులు, ఎంపిటిసిలు సమావేశం నుండి వాకౌట్ చేసి వెళ్లిపోయారు. వివరాల్లోకి వెళితే మండలంలో పద్దెనిమిది పంచాయతీలు ఉండగా వాటిలో పద్నాలుగు పంచాయతీలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచులు నాలుగు పంచాయతీల్లో తెలుగుదేశం పార్టీ సర్పంచులు కొనసాగుతున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పంచాయతీలలో తాగునీటికి, పారిశుధ్య పనులకు, విద్యుత్ పరికరాలకు అవసరం మేరకు చేసిన పనులకు బిల్లులు అందజేయడంలేదని సర్పంచుల తో పాటు ఎంపీపీ ఆవేదన వ్యక్తం చేశారు. మరో పక్క సర్పంచుల పదవీ కాలం ముగియనుండగా చేసిన పనులకు ఒక్కో సర్పంచులకు లక్షల్లో బిల్లు రావాలని బిల్లుల గురించి కార్యదర్శులను ఎన్ని సార్లు అడిగినా మౌనంగా ఉంటున్నారని అంటూనే కూటమి నాయకులలో ఒకరు కార్యదర్శుల చేత బిల్లులు పెట్టనీయడంలేదని అన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఆ కూటమి నాయకుడా మీకు సర్పంచు లేక ఆ కూటమి నాయకుడు వారి ఇంటినుండి ఏమైనా డబ్బులు ఇస్తున్నాడా అంటూ కార్యదర్శులను ప్రశ్నించారు. ఈనాటి సర్వ సభ్య సమావేశం జరగాలంటే సర్పంచుల పెండింగ్ బిల్లులు ఇస్తేనే జరుగుతుందని హెచ్చరిస్తూ సమావేశం నుండి బయటకు వెళ్లి పోయారు. సభకు హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక పంచాయతీ కార్యదర్శులు సర్పంచులను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఇది సరైన పద్ధతి కాదన్నారు. ప్రతి పంచాయతీ లోనూ సర్పంచులు వారి పరిపాలనలో భాగంగా గ్రామాల్లో కల్పించాల్సిన మౌలిక వసతులు కోసం కొంత మంది అప్పులు తెస్తే.. మరి కొంత మంది బంగారు నగలు తాకట్టు పెట్టి పనులు చేయించారని చేసిన పనులకు కూటమి ప్రభుత్వం నాయకులు కక్ష కట్టి బిల్లులు ఇవ్వకుండా చేస్తున్నారని అన్నారు. నిధులున్నా కార్యదర్శులు సర్పంచులకు బిల్లు ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలన్నారు. ఈ విషయమై సర్పంచులకు షోకాజ్ నోటీసులు అందజేయాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎంపీడీఓ ను ఆదేశించారు. తక్షణమే సర్పంచులకు బిల్లు చెల్లించకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లు లక్ష్మణ్ రెడ్డి, డా. ఏ.కె.తమీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి వార్షిక ప్రణాళికపై శిక్షణ

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సంబంధించి వార్షిక ప్రణాళిక తయారీపై మండల స్థాయి అధికారులకు మరియు సంబంధిత శాఖల అధికారులకు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం నందు ఉపాధి హామీ పథకం సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు మరియు లైన్ డిపార్ట్మెంట్ సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో కే ఎన్ బాలాజీ పాల్గొని మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సంబంధించి ప్రతి సంవత్సరం అక్టోబర్ రెండవ తేదీన వార్షిక ప్రణాళిక తయారి ప్రారంభమై నవంబర్ 15 కు ముగుస్తుందని ఈ ప్రణాళిక తయారీలో అందరు వేతనదారులు రైతులు ప్రజాప్రతినిధులు మరియు సచివాలయ సిబ్బందిని భాగస్వాములు చేసి సమగ్ర వార్షిక ప్రణాళికను తయారు చేయాలని కోరారు ప్రస్తుతం ప్రణాళిక తయారీకి కేంద్ర ప్రభుత్వ సాఫ్ట్వేర్ అయినా యుక్త ధార ద్వారా తయారు చేయడం జరుగుతుందని ప్రస్తుత ప్రణాళిక యందు వ్యక్తిగత పనులు మరియు జీవన ఉపాధి పెంపొందించు పనులకు ప్రాధాన్యత ఈస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఉపాధి ఏపీవో మురుగేషన్ మండల వ్యవసాయ అధికారిని హేమలత శంకర్ రాయలపేట పశువద్యాధికారిని డాక్టర్ సరిత వెలుగు ఏపీఎం నీరజ మండల సమైక్య అధ్యక్షురాలు సునంద వీరప్పల్లి ఎంపిటిసి సుబ్రమణి ఎంఈఓ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

విశాలాంధ్ర-కార్వేటినగరం: గురువారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, కత్తెరపల్లె నందు స్టేట్ కోఆర్డినేటర్ డా. చాయేంద్ర చిత్తూరు జిల్లా జిసిడిఓ ఇంద్రాణి ఆదేశాల మేరకు, ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించరు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీలు, పోస్టర్ మేకింగ్ పోటీలు, మైండ్ రిలాక్సేషన్ కార్యక్రమలు నిర్వహించరు. యాక్టివిటీలు విద్యార్థులకు మానసిక ఆరోగ్యానికి సంబంధించిన ముఖ్యాంశాలు ఒత్తిడి, డిప్రెషన్, ఆందోళన, వ్యాకులత, అసాధారణ ప్రవర్తన వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు మానసిక ఆరోగ్య ప్రాధాన్యతపై ర్యాలీ నిర్వహించి ప్రజల్లో చైతన్యం కలిగించారు. విద్యార్థులకు మానసిక ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి, ఒత్తిడిని ఎలా అధిగమించాలి అనే అంశాలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కెరీర్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్స్ టి.సౌజన్య, పి.వాణి పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాయినగర్ ప్రభుత్వ పాఠశాల తనిఖీ

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం సాయినగర్ పంచాయతీ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను గురువారం ఎంపీపీ మూలం చంద్రమోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విడుదల మాదవరెడ్డి, ఎంఈవో శంకరయ్యతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించి వారి చదువుల స్థాయిని అంచనా వేశారు. పాఠశాలలోని సమస్యలను ఉపాధ్యాయులు ఎంపీపీ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా తరగతి గదుల కొరతను సూచిస్తూ అదనపు గదుల నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మరుగుదొడ్లలో నీటి పారుదల సరిగా లేక దుర్వాసన సమస్యలు ఉన్నాయని తెలియజేశారు. ఎంపీపీ స్వయంగా టాయిలెట్ల పరిశుభ్రతను పరిశీలించి సానిటరీ వర్కర్‌తో వివరాలు తెలుసుకున్నారు. టాయిలెట్ మెటీరియల్‌ను కూడా తనిఖీ చేశారు. తరువాత అదే కాంపౌండ్‌లోని అంగన్వాడి సెంటర్‌ను సందర్శించి, పిల్లలకు అందించే బాలామృతం, బియ్యం, రాగి జావా ప్యాకెట్లను పరిశీలించారు. ఈ తనిఖీలలో ప్రధానోపాధ్యా యురాలు సులోచన, ఉపాధ్యాయులు స్థానిక ఎంపీటీసీ పి. హేమలత భర్త వినోద్ హాజరయ్యారు.

నేటి నుండి బోధనేతర పనులు బహిష్కరణ

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: అక్టోబర్ 7వ తేదీన విజయవాడ పోరుబాట నందు రాష్ట్ర ఫ్యాప్టో రాష్ట్ర వ్యాప్తంగా నేటి (అక్టోబర్ 10) నుండి బోధనేతర, విద్యాశక్తి కార్యక్రమాలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటిం చిన కారణంగా రాష్ట్ర ఎఫ్ఏపిటిఓ నిర్ణయం మేరకు గురువారం తిరుపతి జిల్లా కలక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి కెవిఎన్ కుమార్ కి తిరుపతి జిల్లా ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు, మిత్ర సంఘాల సభ్యులు కలసి మెమరాండం సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఎస్.సురేష్, డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ డి.రామచంద్రయ్య, జగన్నాథం, నాయకులు ముత్యాలరెడ్డి, ఎస్ఎస్ నాయుడు, రవీంద్ర, వాసు, నిర్మల, మురళీకృష్ణ, బాలసుబ్రమణ్యం, మధు, రుక్మాంధ, సుబ్బారావు, పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు ఐడి కార్డుల పంపిణీ

విశాలాంధ్ర-తడ: మండల కేంద్రమైన తడ కండ్రిగ మోడల్ ప్రైమరీ పాఠశాలలో చదివే విద్యార్థులకు స్థానిక ఎంఈఓ పూర్ణచంద్రరావు ఐడి కార్డులు, టైలను పంపిణీ చేశారు. గురువారం పాఠశాల ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో మోడల్ ప్రైమరీ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అందించే ఐడి కార్డులు, టైలను, విద్యార్థినులకు రిబ్బన్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీపతి సురేంద్ర, ఉపాధ్యాయులు సతీష్, మాల కొండయ్య, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ విద్యార్థి ధనుష్ యాదవ్‌కు నీట్‌లో ర్యాంక్

విశాలాంధ్ర-కార్వేటినగరం: జాతీయస్థాయిలో కేంద్రప్రభుత్వం నిర్వహించిన నీట్ పరీక్షలో చిత్తూరు జిల్లా కార్వేటిన గరం మండలం డిఎం పురం పంచాయతీ సురప్ప నాయుడు కండిగ గ్రామానికి చెందిన ధనుష్ యాదవ్ జాతీయస్థాయిలో 60,282 ర్యాంకు సాధించి 720 మార్కులకు సాధించడం జరిగింది. గ్రామానికి చెందిన వై.రాధాకృష్ణ యాదవ్, వై.లోకేశ్వరిల కుమారుడు ధనుష్ యాదవ్ గ్రామీణ ప్రాంతంలో పుట్టి, పుత్తూరులో చదివి, అనంతరం విజయవాడలో చదివి నీట్ పరీక్షల్లో ఉత్తీర్ణుడై ఎంబిబిఎస్‌కు ఏసీ సుబ్బారెడ్డి ప్రభుత్వ కళాశాల నెల్లూరులో సీట్ రావడం జరిగింది. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తపరిచారు. అదేవిధంగా పంచాయతీ మాజీ సర్పంచ్ పద్మావతి వెంకట ముని ధనుష్‌ను అభినందించారు. దీనికి ముందు రాధాకృష్ణ యాదవ్ కుమార్తె జోష్నప్రియ కూడా నీట్ పరీక్షల్లో జాతీయస్థాయిలో ఎంపికై ప్రభుత్వ సీట్ సాధించి చిత్తూరు అపోలో మూడవ సంవత్సరం ఎంబిబిఎస్ చదువుతున్నది. ధనుష్ యాదవ్ తల్లి లోకేశ్వరి టీచరుగా పనిచేస్తున్నది. తండ్రి పై రాధాకృష్ణ యాదవ్ మాజీ ఎంపిటీసీగా పనిచేశారు.

జీఎస్టీపై అవగాహన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో గురువారం జీఎస్టీ 2.0పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రాజశేఖర్ ప్రారంభించారు. విద్యార్థులు కళాశాల నుంచి ర్యాలీ నిర్వహించి... సమీపంలోని దుకాణదారులు, వ్యాపారులు, స్థానిక ప్రజలతో చర్చించారు. జీఎస్టీ 2.0 కొత్త సంస్కరణలు, వాటి ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా వ్యాపారాల పారదర్శకత, సౌలభ్యం, ఆర్థిక వృద్ధికి నూతన జీఎస్టీ ఎలా తోడ్పడుతుందో వివరించారు. వాణిజ్య విభాగ ఇన్‌ఛార్జ్ ఆర్. సాహితి సమన్వయం చేయగా అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువత చేగువేరాను ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-గూడూరు: చేగువేరా విప్లవకారుడు మాత్రమే కాదని ఆయన గొప్ప మానవతావాది అని చేగువేరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు సురేష్ బాబు తెలియజేశారు. చేగువేరా వర్ధంతి సందర్భంగా గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అధ్యక్షులు గుండాల ఆదినారాయణ, దువ్వూరు దిలీప్ రెడ్డి ఓరేపల్లి బాబు శేఖర్ రెడ్డి మల్లికార్జునరెడ్డి జగన్ రెడ్డి, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుతో ఆరోగ్యం మెరుగు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం వల్ల ప్రజల ఆరోగ్యం మెరుగుపడిందని శ్రీకాళహస్తి పట్టణం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బాలు అన్నారు. జీఎస్టీ తగ్గింపుపై గురువారం పట్టణంలో ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జీఎస్టీ తగ్గడం వల్ల మందులు, మందులకు సంబంధించిన కిట్లు ధరలు తగ్గాయని, దీనివల్ల ఆపరేషన్ ఖర్చులు కూడా తగ్గాయని తెలిపారు. జిఎస్టి తగ్గింపు ఆరోగ్యంపై ప్రభావం పడిందని ప్రజలకు ప్రయోజనం ఉందని వివరించారు. ఆరోగ్యం పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, సమస్య వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పిహెచ్‌సి వైద్యుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య,

ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందమార్రై డిమాండ్

విశాలాంధ్ర-పుత్తూరు: నగరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యులు చేస్తున్న సమ్మెకు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) చిత్తూరు జిల్లా సమితి సంపూర్ణమైన మద్దతును ప్రకటించింది. గురువారం జరిగిన ఆశ ముఖ్యుల సమావేశం రాజేశ్వరి హంస అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చెందమార్రె మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆశా వర్కర్లకు వేతనాలు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యుల తమ డిమాండ్ల పరిష్కారం కోసం చేయు సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వారి న్యాయమైన డిమాండ్లైన పీజీ ఇన్ సర్వీసును కొనసాగించాలని, ట్రైబల్ అలవెన్స్, 2020 బ్యాచ్ నేషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, కాల పరిమితితో కూడిన ఉద్యోగోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎంబిబిఎస్ పూర్తి చేసి ఉన్న తరువాత పీహెచ్సీలలో పనిచేసే వైద్యులకు ప్రత్యేక రిజర్వేషన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోసం అర్హత సాధించేందుకు ఇన్ సర్వీస్ కోటను క్లినికల్ కోటాలో 30% నాన్ క్లినికల్ కోటాలో 50 శాతం అమలు చేసే వారిని తెలిపారు. ప్రభుత్వం దీన్ని సవరిస్తూ క్లినికల్ లో 15% నాన్ క్లినికల్ కోటాలో 30 శాతానికి కుదించిందన్నారు. పీజీ పూర్తి చేసిన వైద్యుల ఖాళీలను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. నిర్దిష్ట కాల పరిమితిలో ప్రమోషన్లు కల్పించి వైద్యుల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి పరిష్కరించి సమ్మెను విరమింప చేసి రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు పెరుగుతున్న క్రమంలో ప్రజల ఆరోగ్యాలను, ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. వైద్యుల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) డిమాండ్ చేశారు. ప్రభుత్వం కళ్లు తెరిచి వైద్యుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చెందమార్రె ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు విజయలక్ష్మి రాజేశ్వరి హంస లక్ష్మి ఇందిర పుష్ప జయప్రద కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల దొంగతనం అరికడదాం.. రాజ్యాంగాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగరం గాజుమిట్ట కూడలిలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోఓట్ చోర్- గద్దీ ఛోడ్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది. రాహుల్ గాంధీ ఓట్ల దొంగతనాన్ని అరికట్టడం కోసం నిరంతరం కృషి చేస్తూ భారత ప్రజల ఓటు హక్కును కాపాడడం కోసం అలుపెరగని యోధుడు లాగా కృషి చేస్తూ దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం మరియు భారత్ ఎన్నికల కమిషన్ కలిసి ప్రజల యొక్క అత్యంత విలువైన ఓటు హక్కు ఏదైతే భారత రాజ్యాంగం ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించినటువంటి ప్రజా ఆయుధం ఓటు హక్కు అటువంటి ఓటు హక్కును కూడా వీరు కొల్లగొట్టి దొంగతనం చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నటువంటి వీరి బాగోతాన్ని బట్ట బయలు చేసి ప్రజా కోర్టులో పెట్టి ప్రజల యొక్క మద్దతు కోరుతూ ప్రతి పార్లమెంట్ నుండి ఒక లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఏపీసీసీ అధ్యక్షులు షర్మిలమ్మ నాయకత్వంలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం కార్వేటినగరంలో పార్టీ శ్రేణులు సమక్షంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. జీడి నెల్లూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె రమేష్ బాబు, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గౌతమ్ రాజు, మహిళా నాయకురాలు రాజేశ్వరమ్మ, సీనియర్ నాయకులు శివకుమార్ రెడ్డి, కొత్తగా నియమితులైన యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్ నాయకులు ప్రిన్స్ కృష్ణ మూర్తి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయకుమార్‌ని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించడం జరిగింది.

ఎంజీఎం ఇంట సీఎం కార్యక్రమాల పర్యవేక్షకులు పెందుర్తి వెంకటేష్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సీఎం కార్యక్రమాల నిర్వహణ పర్యవేక్షకులు, మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ నారావారిపల్లె లో సీఎం నారా చంద్రబాబు కార్యక్రమాల అనంతరం శ్రీకాళహస్తి పట్టణంలోని ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుద్దూరు మయూర్ నివాసానికి గురువారం చేరుకున్నారు. తన అల్లుడు మయూర్, కుమార్తె ఐశ్వర్య లక్ష్మి, మనవళ్లతో కాసేపు గడిపారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నారావారిపల్లిలో తనను ఆహ్వానించారని చిన్న వయసు తన అల్లుడు మయూర్ పలు సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా రెడ్ క్రాస్ వైస్ఛైర్మన్‌గా నియమితులు కావడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుద్దూరు మల్లికార్జునాయుడు. తదితరులు పాల్గొన్నారు.

'సూపర్ సేవింగ్స్'పై ప్రచారం

విశాలాంధ్ర-వెంకటగిరి: జీఎస్టీ (గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్) విధానం వలన సామాన్యులకు కూడా మేలు చేకూరుతుందని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని పోలేరమ్మ గుడి వద్ద నుండి పాత బస్టాండ్ సెంటరు వరకు నిర్వహించిన లి'జీఎస్టీ సూపర్ సేవింగ్స్ - అవగాహన ర్యాలీ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జీఎస్టీ వల్ల ధరలలో పారదర్శకత పెరిగి వినియోగదారులకు న్యాయమైన ధరలు లభిస్తాయి. మధ్యతరగతి ప్రజలు స్థానికంగా కొనుగోలు చేస్తే మరింత సేవింగ్స్ సాధించవచ్చు అని వివరించారు. పన్నుల సరళీకరణ ద్వారా ఉత్పత్తుల ధరలు తగ్గే అవకాశముందని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాపారుల సంక్షేమం దృష్టిలో పెట్టుకున్నాయని ఎమ్మెల్యే రామకృష్ణ వివరించారు. ర్యాలీలో భాగంగా వ్యాపారులకు, కొనుగోలుదారులకు జీఎస్టీపై కరపత్రాలు పంపిణీ చేయడంతో పాటు లఘు ఉపన్యాసాలు నిర్వహించారు. ప్రజల్లో వాస్తవ అవగాహన పెంచి ఆదాయాన్ని పొదుపు చేయడమే లక్ష్యంగా ఈ ర్యాలీని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రభుత్వం అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకుని జీఎస్టీ విధానాన్ని మరింత ప్రజానుకూలంగా రూపొందిస్తోంది. దీన్ని సద్వినియోగం చేసుకుంటే ప్రతి కుటుంబానికి తక్కువ ఖర్చుతో ఎక్కువ మేలు లభిస్తుంది" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, పట్టణ అధ్యక్షులు, తిరుపతి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి, రాష్ట్ర, నియోజకవర్గ అనుబంధ కమిటీ సభ్యులు, పట్టణ కమిటీ సభ్యులు, ప్రముఖ వ్యాపారస్తులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మూడు నెలలుగా వేతనాలు చెల్లించకుండా కార్మికుల పొట్ట కొడతారా..

ఇదేమి దుర్మార్గమని అడిగితే కంపెనీ మూసేస్తారా

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: కంపెనీ ఎదుట మహిళా కార్మికుల ధర్నా.. నిరసన.తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం కురుంజలం లోని భారత్ షూ కంపెనీ మేనేజర్, మ్యాన్ పవర్ కాంట్రాక్టర్ల నిర్వాకం పొట్టకూటి కోసం కుటుంబ పోషణ కోసం కాయకష్టం చేసి రాత్రింబవళ్ళు పని చేసిన కార్మికుల జీవితాలతో షూ కంపెనీ యాజమాన్యం చెలగాటం ఆడుతున్నారు. వరదయ్యపాలెం మండలం కురుంజలం వద్ద గల షూ కంపెనీలో గత మూడు నెలలగా పని చేసిన కార్మికులకు (మహిళలు) వేతనాలు ఇవ్వకుండా, మా వేతనాలు ఇవ్వండి అని అడిగిన పాపానికి కంపెనీ మూసివేయడంతో కార్మికులు వీధినపడ్డామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కంపెనీ మేనేజర్, మ్యాన్ పవర్ కాంట్రాక్టర్ నిర్వాకంతో ఆగ్రహం చెందిన మహిళా కార్మికులు గురువారం నిరసనగా కంపెనీ ఎదుట ధర్నా చేసి ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా మహిళా కార్మికులు మాట్లాడుతూ తమకు మూడు నెలలగా వేతనాలు ఇవ్వకుండా, కంపెనీ మూసి వేసి కార్మికుల పొట్ట కొడుతూ తమ జీవితాలతో ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ మేనేజర్, మ్యాన్ పవర్ కాంట్రాక్టర్ కుమ్మక్కై కార్మికులని మానసికంగా వేధిస్తున్నారని, వారిని ప్రశ్నించే వారు లేకపోవడంతో వారు కార్మికుల చట్టాలను ఉల్లంఘిస్తూ తమ స్వేదంతో పని చేయించుకుని తమ పొట్ట కొడుతున్నారని వారు కన్నీళ్ల పర్యంతమైనారు.కంపెనీ వ్యవహారాలపై పరిశ్రమల శాఖ కార్మికుల శాఖ అధికారులు పట్టించుకోక పోవడంతో కంపెనీ మేనేజర్ మ్యాన్ పవర్ కాంట్రాక్టర్ ఆగడాలు మితిమీరుతున్నాయని ఇకనైనా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

అమ్మవారి హుండీ లెక్కింపు



విశాలాంధ్ర-చంద్రగిరి: తిరుపతి జిల్లా చంద్రగిరిలో వేంచేసియున్న శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవస్థానము నందు గురువారం పరకామణి లెక్కింపు కార్యక్రమం దేవదాయ శాఖ, తనిఖీ అధికారి పి. ఫణి రాజా సాయాన ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పరకామణి నందు రూ.7,49,398 ఆదాయము వచ్చినట్లు ఆలయ అధికారి తెలిపారు. ఈ ఆదాయము 85 రోజులకు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమములో ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ అధికారి మమత, పాలక మండలి సభ్యులు మొగిలి గోపాల్ రెడ్డి, భారతి, పాపమ్మ, మునిరత్నమ్మ, ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, చంద్రగిరి పోలీస్ సిబ్బంది, సేవ కుటుంబం వారు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ..

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గుర్రం విజయ్ బాబు దాతృత్వంలో గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు నిరుపేద గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని డాక్టర్ రాజా, చలపతి గౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక వారు మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్య పరుస్తూ విద్యార్థులలో సైన్స్ పట్ల అవగాహన కల్పిస్తూ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయటం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. గూడూరు జనవిజ్ఞాన వేదిక సభ్యులను అందరినీ మా ఆసుపత్రి సిబ్బంది తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. జే.వి.వి అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, చెంచు నారాయణ, రామమోహన్, సుబ్బారావు, గుర్రం విజయ్ బాబు, అరుణ్ కుమార్, ప్రభాకర్, రజినీకాంత్, ఆనంద్, శ్రీనివాసాచారి, ఇబ్రహీం, సాయి ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు పీపీఎస్ అభినందనలు

విశాలాంధ్ర-పలమనేరు: రాష్ట్ర స్థాయి స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా పలమనేరు మున్సిపాలిటీకి అవార్డు లభించడం గర్వకారణమని పలమనేరు పరిరక్షణ సమితి పేర్కొంది. ఈ సందర్భంగా సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వి. రమణారెడ్డి ని మున్సిపల్ కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందించడంలో కమిషనర్ చొరవ అభినందనీయమని పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షుడు టి.ఎల్. నరసింహులు, కార్యదర్శి వి.నారాయణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీపురం సీతారామయ్య, విజయ్‌కుమార్, మురళి, వెంకటేశ్వర్లు, దొరస్వామి నాయుడు పాల్గొన్నారు.

జీఎస్టీపై ప్రజలకు వైద్యుల అవగాహన

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల తీర్థం పంచాయితీ పీహెచ్సీ నందు జీఎస్టీ పై అవగాహన సదస్సును వైద్యాధికారులు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ కాంతమ్మ మాట్లాడుతూ, సాధారణ వైద్య పరికరాలు, సాధారణ మందులు,ఆరోగ్య భీమా, ఆయుర్వేద, హెూమియోపతి మందుల పైన 12 శాతం నుండి ఐదు శాతం వరకు జీఎస్టీ ను తగ్గించడం జరిగినదని, దీనివలన వ్యాధిగ్రస్తులకు వైద్య ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని, ఈ విషయాన్ని ప్రజలందరూ తెలుసుకొని మందులను కొనేటప్పుడు జీఎస్టీ ని పరిగణనలోకి తీసుకొని, మందుల షాపులలో ధరలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ శమంతక హెచ్ ఎస్ తిరుమలమ్మ సెక్రటరీ సురేష్ బాబు రాజారెడ్డి మందుల షాపు యజమానులు స్థానిక నాయకులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు జాతీయ స్థాయి పద్య పోటీలు

విశాలాంధ్ర-గంగవరం: తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి విద్యార్థులకు జాతీయస్థాయి శతకపద్య పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్ష కార్యదర్శులు పి. తులసినాథం నాయుడు,పుష్ప ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. సంస్థ 13వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. 100కు పైగా పద్యాలు చెప్పగలిగిన పిల్లలు ఈ నెల 16వ తేదీ లోపు 9553429770 నంబర్ కు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్‌ని కలిసిన యంగ్ ప్రొఫెషనల్స్

విశాలాంధ్ర-వెంకటగిరి: తిరుపతి జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇటీవల కొత్తగా నియమించబడిన యంగ్ ప్రొఫెష నల్స్ ఈరోజు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఐఏఎస్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ఐఏఎస్ వారిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటికే ఏర్పాటు చేసిన ప్రతి సీపీఏపీ యూనిట్‌కు సంబంధించి ఈ యంగ్ ప్రొఫెషనల్స్‌ను నియమించినట్లు తెలిపారు. వీరి ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో ఐదుగురు సచివాలయ సిబ్బంది భాగస్వామ్యం తో స్వర్ణ ఆంధ్ర ఏ2047 మరియు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు సమన్వయంగా కొనసాగుతాయని పేర్కొన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ గారు మాట్లాడుతూ, యంగ్ ప్రొఫెషనల్స్ నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో సమన్వయంగా పనిచేసి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు. ప్రస్తుతం నియమించబడిన యంగ్ ప్రొఫెషనల్స్ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. చంద్రగిరి నియోజక వర్గం నవీన్ కుమార్తిరుపతి నియోజకవర్గం రాజశేఖర్వెంకటగిరి నియోజకవర్గం చెంచయ్య సూళ్లూరుపేట నియోజకవర్గంమురళి రమేష్ శ్రీకాళహస్తి నియోజకవర్గం నాగరాజుగూడూరు నియోజక వర్గం వినయ్ కుమార్సత్యవేడు నియోజకవర్గం రాజారాం ఈ నియామకాలతో జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయని అధికారులు విశ్వాసం వ్యక్తం చేశారు.

బీసీ డీఎన్టీ సర్టిఫికేట్ మంజూరు చేయాలని వినతి

విశాలాంధ్ర-వెంకటగిరి: నేడు తుపాకులు వెంకటేశ్వర్లు రాష్ట్ర కార్యదర్శి అఖిల భారత సంచార జాతుల అభివృద్ధి మండలి వెంకటగిరి వాసి మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ ఎస్ఎస్ ఆర్ నాయుడు ఆధ్వర్యంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ని తిరుపతి విమానాశ్రయము నందు కలుసుకుని బీసీ జాబితా నందలి సంచార కులాల వారికి కేంద్ర సామాజిక న్యాయ శాఖ ఆదేశాల అనుసరించి బీసీ డీఎన్టీ సర్టిఫికేట్ మంజూరు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వానికి తమరి ద్వారా తెలియజేసి మాకు బీసీ డీఎన్టీ సర్టిఫికేట్ మంజూరు చేయు విధముగా మరియు పలు సమస్యలు పరిష్కరించుటకు కృషి చేయవలెను వినతిపత్రం అందజేసినాము. ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షులు పాల కృష్ణమూర్తి, చక్రపాణి, తిరుపాల్ రెడ్డి, మల్లి మరియు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీధులలోకి మురికి నీరు

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం పంచాయతీ శాటిలైట్ కాలనీ లోని కొంతమంది గృహ యజమానులు ఇండ్లలోని మురికి నీటిని వీధులలోకి వదులడం వలన రహదారిలో నడవాలంటే నరక యతనగా ఉన్నదని వాపోతున్న ప్రజలు కనీస సమాచారం ఇచ్చిన పట్టించుకోని వరదయ్య పాలెం పంచాయతీ ఈఓ బసిరెడ్డి ముఖ్యంగా గత ప్రభుత్వం లో గడప గడప అనే కార్యక్రమం లో డ్రైనేజీ సమస్య కోసం భూమి పూజ కూడా చేశారు కాని నాయకుల లోపం ప్రజలకు శాపనగా మారింది అంతలోపు ఎన్నికలు రావడం మళ్ళీ కనుమరుగయిన సమస్య మళ్ళీ వచ్చిన కొత్త ప్రభుత్వం ఏర్పడడంతో గత ఎమ్మెల్యే ఆదిమూలం సమస్య తెలుసు కాబట్టి తుడా నిధుల నుండి 30లక్షలు తుడా కమిషనర్ మౌర్యని తీసుకు వచ్చి సమస్యను వివరించి మంజూరు చేపించారు నాలుగు నెలలు గడుస్తున్న ఇంతవరకు అధికారులు పనులు చేపించకుండా చేస్తున్న నిర్లక్ష్యం ఎవరిదీ అభివృద్ధి ని అడ్డుకుంటున్నది ఎవరూ ఒక ప్రక్కన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అధికారుల నిర్లక్ష్యం మీద సమీక్ష సమావేశాలు జరిపి ప్రకజలకు మేలు చేయండి అభివృద్ధి చేయండి అంటే అధికారులు మాత్రం మేము కొత్తగా వచ్చాము మాకు తెలియదు అనే నిర్లక్ష్య సమాధానాలు అంతే కాకుండా ఒక వర్గం చేయొద్దు అన్నది మేము చెప్పిందే చేయాలని ఎమ్మెల్యే చెప్పిన పనులు చేయొద్దు మేము ఎలా చేసేది అంటూ అధికారులు ప్రజల సమస్యలను గాలికి వదిలేసి నాయకుల చుట్టూ ప్రదక్షిణాలు తప్ప ప్రజా సమస్యలు పట్టవా అంటూ మురికి నీటి నుండి విముక్తి కలిగించే వారే లేరా అంటూ సాటిలైట్ కాలనీవాసుల ఆవేదన పట్టించుకోండి అయ్యా.

మాజీమంత్రి నారాయణస్వామి దళిత ద్రోహి

గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే థామస్

విశాలాంధ్ర-చిత్తూరు: మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి దళిత ద్రోహిని గంగాధర్ నెల్లూరు నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఆరోపించారు. గంగాధర్ నెల్లూరు నియోజవర్గం వెదురుకుప్ప మండలం దేవళంపేటలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడాన్ని నిరసిస్తూ గురువారం చిత్తూరులో గాంధీ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే థామస్ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి సమాజంలో విభేదాలు సృష్టించి పబ్బం కడుపుకోవాలని వైసిపి కుట్రలకు పాల్పడినట్లు చెప్పారు. దేవళం పేటలో అర్ధరాత్రి అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి ఆ నేపాన్ని కూటమి ప్రభుత్వంపై నెట్టాలని వైసిపి చేసిన కుట్రబెడిసి కొట్టిందన్నారు. ఈ కేసులో మాజీ మంత్రి నారాయణస్వామి కూడా అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్, నగర మేయర్ ఆముద, చూడ చైర్పర్సన్ కటారి హేమలత, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజ, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు పాల్గొన్నారు.

స్వామివారికి ఎలక్ట్రికల్ టు వీలర్ బైక్ విరాళం

విశాలాంధ్ర-పూతలపట్టు: వినాయక స్వామి వారి దేవస్థానము నకు ఎలక్ట్రికల్ ఎక్స్టెన్షియల్ టూ వీలర్ బైక్ విరాళం శ్రీ వెంకటేశ్వర ఇవి బైక్స్ ప్రకాష్ , అరగొండ వారు సుమారు 50,000/- రూపాయల విలువ గల ఎలక్ట్రికల్ బైక్ ని దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్‌కి కార్యాలయం నందు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు పాల్గొన్నారు.

వైసిపి మహిళా నేతలు నిరసన

విశాలాంధ్ర-చిత్తూరు: నకిలీ మద్యం విక్రయాలు నివసిస్తూ గురువారం చిత్తూరులో ఎక్సైజ్ కార్యాలయం ఎదుట వైసీపీ మహిళా నేతలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నేడు నకిలీ మద్యం ఏరులైపాడుతుందని ఆరోపించారు. టిడిపి నేతల ఈ నకిలీ మద్యం తయారీలో కీలకంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తున్నట్టు చెప్పారు. ఈ నకిలీ మద్యం వల్ల అనేకమంది ప్రాణాలు గాల్లో కలిసిపోతున్న రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. వైసిపి హయాంలో నకిలీ మద్యం వ్యాపార కార్యక్రమాలు జరిగాయని వైసీపీ నేతలపై కేసులు పెట్టిన కూటమి ప్రభుత్వం, నేడు టిడిపి వారే నకిలీ మద్యం తయారు చేస్తున్న ప్రభుత్వంలో చలనం లేదన్నారు. వెంటనే నకిలీ మద్యాన్ని నియంత్రించి ఇందుకు బాధ్యులైన వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహిళా నేతలు గాయత్రి దేవి, హారని రెడ్డి పలువురు వైసిపి మహిళా నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

నెలవారి నేర సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-రేణిగుంట: తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం డీఎస్పీ కార్యాలయంలో సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. సబ్-డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులు, హత్య, ూాజూూ రేప్, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ కేసులు, వాహన దొంగతనాలు, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, డీపీఓ పెండింగ్ ఫైల్స్, కేసులు మొదలైన వాటిపై పోలీసు స్టేషన్ వారీగా సమీక్ష నిర్వహించారు.కేసుల ఛేదింపును వేగవంతం చేయడం, నేర నియంత్రణ చర్యలను బలోపేతం చేయడం వంటి అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ కేసులు వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. రాత్రిపూట గస్తీ, బీట్స్ పెంపు, ఆస్తి నేరాల నివారణ, రౌడీ షీటర్లపై నిఘా, మరియు రికవరీ శాతం పెంపు చర్యలను సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఐఆర్‌డిఏ డేటా విశ్లేషణ ద్వారా ప్రమాద ప్రాంతాలపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని, మైనర్ డ్రైవింగ్ కేసుల్లో తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించాలి అన్నారు. అలాగే మాదక ద్రవ్యాల వినియోగంపై అవగాహన కార్యక్రమాలు, సైబర్ సురక్ష ద్వారా ప్రజలకు విద్యార్థులకు అవగాహన,సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై ప్రచారం,పేకాట, కోడిపందేలు, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కట్టడి చేయాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ పెంపు, గ్రామాల సందర్శన తప్పనిసరి అన్నారు.ప్రజలతో స్నేహభావం పెంపు ద్వారా ప్రజా విశ్వాసం పొందాలని డీఎస్పీ సూచించారు. పోలీసు అధికారులు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని, సాంకేతికత వినియోగంతో సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలని ఆయన సూచించారు.నిందితులను త్వరితంగా అరెస్ట్ చేయడం, దర్యాప్తు నిర్వహించడం, పెండింగ్ కేసులను తగ్గించడం వంటి అంశాలలో ప్రతిభ కనబరిచిన అధికారులను అభినందించారు. ఈ సమావేశంలో రేణిగుంట సీఐ జయచంద్ర, గాజులమండ్యం సీఐ మంజునాథ రెడ్డి, ఏర్పేడు సీఐ శ్రీకాంత్ రెడ్డి ఎస్సైలు టి.వి. సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యం సమాజ శ్రేయస్సుకు పునాది

- అపోలో వర్శిటీ వీసీ డా. హెచ్. వినోద్ భట్

- ఎఐఎంఎస్ఆర్‌లో ఘనంగా మానసిక ఆరోగ్య వారోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - చిత్తూరు : ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ లో సైకియాట్రి విభాగం ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు గురువారం ఘనంగా ముగిశాయి. "కాటాస్ట్రోఫీలు, అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్య సేవల ప్రాముఖ్యత" అనే థీమ్‌తో జరిగిన ఈ కార్యక్రమాలకు ది అపోలో యూనివర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్, డీన్ డాక్టర్ ఆల్ఫ్రెడ్ జె. ఆగస్టైన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వైస్‌చాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ మాట్లాడుతూ, "మానసిక అనారోగ్యం అనేది ఎంతో క్లిష్టమైనది. బాధితుల దగ్గర వారు కూడా దాన్ని గుర్తించడంలో విఫలమవుతుంటారు. మానసిక ఆరోగ్యం ఒక వ్యక్తి సమస్య మాత్రమే కాదు, అది కుటుంబం మొత్తాన్ని ప్రభావితం చేస్తుంది. ప్రతి ఒక్కరూ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక స్థైర్యాన్ని కాపాడుకోవాలి. వైద్య రంగంలో, ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్య సేవలు అందించగల నిపుణులను సిద్ధం చేయడం సమాజానికి అత్యవసరం" అని అన్నారు.ఈ సందర్భంగా పోస్టర్ ప్రదర్శనలు, వ్యాసరచన, నినాద రచన, డిబేట్, స్కిట్ ప్రదర్శనలు వంటి పోటీలు నిర్వహించారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రంలో అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్యా రామకృష్ణన్, సైకియాట్రి విభాగం ప్రొఫెసర్ డాక్టర్ దినేష్. పి, సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ భాస్కర్ నాయుడు, అధ్యాపకులు, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్, మెడికల్, పారా మెడికల్ అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గజ ప్రజయాప్‌పై రైతులకు అవగాహన కల్పించాలి

- డిఆర్ఓ

విశాలాంధ్ర - చిత్తూరు : గజ ప్రజా అనే యాప్, రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని డిఆర్ఓ మోహన్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోనే డిఆర్ఓ సమావేశ మందిరంలో గజ ప్రజా అనే యాప్, డెమోను ఫారెస్ట్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైల్డ్ లైఫ్ ఎక్స్పర్ట్ రాకేష్ కల్వ, పలమనేర్ ఆర్ డి ఓ భవాని, సబ్ డివిజనల్ ఫారెస్ట్ అధికారి వేణుగోపాల్, చిత్తూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పట్టాభి, పుంగనూరు ఫారెస్ట్ ఆఫీసర్ శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ పంట నష్టాలను నివేదించడానికి పరిహారాలను వేగంగా పొందడానికి రైతులను సహాయం చేస్తుంది. ఈ యాప్‌ను ఉపయోగించి, రైతులు తమ పంట నష్టాల వివరాలను ఫోటోలతో సహా నేరుగా ఫోన్ నుండి అప్‌లోడ్ చేయవచ్చు. ఇది పంట నష్టం పరిహార ప్రక్రియను వేగవంతం చేస్తుంది, రైతులు తమ పంట నష్టాలను నివేదించడానికి ఈ యాప్‌ను ఉపయోగించవచ్చు. రైతులు తమ పంట నష్టాల ఫోటోలను మరియు ఇతర వివరాలను యాప్ ద్వారా నేరుగా అప్‌లోడ్ చేయవచ్చు. ఈ యాప్ పరిహార క్లెయిమ్‌లను ఒక వారంలోపు పరిష్కరించడానికి సహాయపడుతు ంది, గతంలో చాలా సమయం పట్టేది. ఇది ప్రభుత్వానికి వ్యవసాయ నష్టాల గురించి సమాచారం అందించి, రైతులకు సహాయం చేయడానికి ఉపయోగపడుతుంది. అడవి ఏనుగుల కారణంగా జరిగిన పంట నష్టాలను నివేదికల రూపంలో ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. త్వరలో ఈ యాప్ ను ప్రముఖుల చేతుల మీదుగా ప్రారంభించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని వివరించారు.

నూతన ఎస్సై రమేష్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం ట్రైనింగ్ సబ్ ఇన్స్పెక్టర్గా రమేష్ గురు వారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి చేపడతానన్నారు.. ఈ సందర్భంగా టిడిపి పార్టీ మండల అధ్యక్షులు చెంగల్‌రాయ యాదవ్, ఎమ్మెల్యే సోదరులు వి రాజా, టిడిపి నాయకులు హేమంత్ రెడ్డి, బాలాజీ, యువ నాయకుడు పొద్దుటూరు రాజా తదితరులు కలిసి సాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

'సదరం' పరీక్షల్లో ప్రభుత్వ నిబంధనలు పాటించండి : కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి : సదరం ధ్రువ పత్రాల కొరకు నిర్వహించే పరీక్షలను పారదర్శకంగా ప్రభుత్వ నిబంధలను పాటిస్తూ నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య వైద్యులకు సూచించారు. వికలత్వం యొక్క శాతాన్ని నిర్ధారిస్తూ రుయాసుపత్రిలో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను గురువారం ఉదయం కమిషనర్ తనిఖీ చేశారు. ఏ విధంగా పరీక్షలు చేస్తారు, రోజూ ఎంతమందికి పరీక్షలు నిర్వహిస్తు న్నారనే విషయాలను రుయా వైద్యులు కమీషనరకు వివరించారు. చెవి, ముక్కు, ఎముకలు, మానసిక రోగులకు ఈ పరీక్షలు నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వైద్యులు అందించే సదరం ధ్రువ పత్రాల మేరకు వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఇందులో ఎటువంటి అవకతవకలు లేకుండా ప్రభుత్వ నిబంధనల మేరకు

పారదర్శకంగా పరీక్షలు చేయాలాని వైద్యులకు సూచించారు. పరీక్షల కొరకు వచ్చే వారికి తాగునీరు, నీడ తదితర మౌళిక వసతులు కల్పించాలని తెలిపారు. రోజుకి వందమందికి పరీక్షలు చేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. డిప్యూటీ కమిషనర్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రాధ, ఆర్ ఎం ఓ డాక్టర్ హరికృష్ణ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, పలువురు వైద్యులు ఉన్నారు.

శ్రీ కోదండరామాలయంలో పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరిలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో అక్టోబరు 12 నుండి 14వ తేదీ వరకు పవిత్రోత్సవాలు వైభవంగా జరుగనున్నాయని తితిదే అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అక్టోబరు 11న సాయంత్రం 6 గంటలకు అంకురార్పణతో ఈ ఉత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభమవుతాయి. వైదిక సంప్రదాయం ప్రకారం జాతాశౌచం, మృతాశౌచం వంటి వేళల్లో ఆలయ ప్రవేశం నిషిద్ధం. అయినా యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ దోషాలు జరుగుతుంటాయి. వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ పవిత్రోత్సవాలలో ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. అక్టోబరు 12వ తేదీ ఉదయం 7 నుండి 9 గంటల వరకు చతుష్టానార్చన, పవిత్రప్రతిష్ఠ, సాయంత్రం వైదిక కార్యక్రమాలు జరుగనున్నాయి. అక్టోబరు 13న ఉదయం 7 నుండి 9 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు, ఉదయం 9 నుండి 10 గంటల వరకు

పవిత్రసమర్పణ, సాయంత్రం పవిత్ర హోమాలు నిర్వహిస్తారు. అక్టోబరు 14న ఉదయం 10.30 గంటలకు మహా పూర్ణాహూతి, కుంభప్రోక్షణ, పవిత్ర విసర్జన, స్నపన తిరుమంజనం, చక్రస్నానం సాయంత్రం 6 గంటలకు వీధి ఉత్సవం నిర్వహించనున్నారు. గృహస్తులు(ఇద్దరు) రూ.200/- చెల్లించి పవిత్రోత్సవాల ఆర్జితసేవలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక పవిత్రం, స్వామివారి తీర్థప్రసాదాలు బహుమానంగా అందజేస్తారు.

బాపిరెడ్డి రాక.. ముక్కంటి ఆలయంలో..

సంస్కరణల బాట

- భక్తుల సౌకర్యాలకు పెద్దపీట..!

- గణనీయంగా పెరిగిన ఆదాయం..!

- ముక్కంటి ఈవోపై దేవాదాయ శాఖ ప్రశంసలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: జవాబు దారితనం లేని పరిపాలన. అభివృద్ధి కుంచించుకుపోయింది. భక్తుల సౌకర్యాల గురించి పట్టించుకునే వారు కరువయ్యారు. మొత్తంగా పరిపాలన గాడి తప్పింది. ఈ క్రమంలో ఈవోగా బాపిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. రెవెన్యూ డిపార్టుమెంటు నుంచి వచ్చినా దేవాదాయ శాఖపై అనతికాలంలోనే పట్టు సాధించారు. శ్రీకాళహస్తీశ్వ రాలయాన్ని సంస్కరణలతో అభివృద్ధి బాట పట్టించారు. పరిపాలనను గాడినపెట్టి ఆదాయాన్ని గణనీయంగా పెంచి దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలందుకున్నారు. బాధ్యతలు స్వీకరించిన కొన్ని నెలల్లోనే వచ్చిన కార్తీక మాసంలో ఈవో తీసుకున్న నిర్ణయాల ఫలితంగా గతంకంటే కూడా రెండు రెట్లు ఆదాయం చేకూరింది. తర్వాత అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిని సమన్వయం చేసుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలను ఎప్పుడూ లేనంతగా అంగరంగ వైభవంగా నిర్వహించి బాపిరెడ్డి బాపురే శభాష్ అనిపించుకున్నారు. ఉత్సవాలను పురస్కరించుకుని పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి పూర్తి చేశారు. అందులో ప్రధానంగా సన్నిధి వీధిలో రహదారుల విస్తరణ , శివంటు శివం రోడ్డుకు మోక్షం, గిరి ప్రదక్షణ మార్గం లో అర్ధాంతంగా ఆగిపోయిన సిమెంట్ రోడ్ల పనులు,తదితర పనులున్నాయి. భక్తుల సౌకర్యాలకు పెద్దపీఠ వేస్తూ క్యూలైన్లను క్రమబద్ధీకరించారు. పాలు, బిస్కెట్లు, మజ్జిగ,మంచినీళ్లు క్యూలైన్ల లోని భక్తులకు నిరంతరాయంగా అందించే చర్యలు చేపట్టారు. చంటిబిడ్డల తల్లులకు పాలు పట్టడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సన్నిది వీధి మార్గంలోని శివయ్య, తిరుమంజనం గాలిగోపురాల ద్వారా ఆలయంలోకి ప్రవేశించి తిరిగి వచ్చే సమయంలో ఎండవేడిమికి భక్తుల కాళ్లు కాలకుండా శాశ్వత షెడ్లు నిర్మించి నీడ ఏర్పాటు చేశారు. ఈ నిర్మాణం వల్ల అటు ఎండకు ఇటు వర్షాలకు భక్తులకు సౌకర్యవంతంగా మారింది. ఇక అసంపూర్తిగా నిలిచిపోయిన ఏడుగం గమ్మల ఆలయ పునర్నిర్మాణ పనులను వేగంగా పూర్తిచేసి జాతరను అత్యంత వేడుకగా నిర్వహించి పట్టణ వాసుల నుంచి అభినందనలు అందుకున్నారు. ఆలయంలో ప్రతిపాదనలకే పరిమితమైన అంతరాలయ దర్శనానికి రూ.500 ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేసి భక్తులకు అవకాశం కల్పించారు. ప్రధాన ఆలయంతోపాటు అనుబంధ ఆలయాలపై దృష్టి సారించి వాటి అభివృద్ధితోపాటు పూజాది కార్యక్రమాలు, ఉత్సవాల నిర్వహ ణలో తనదైన ముద్ర వేశారు. ధర్మరాజుల తిరునాళ్లు, శరన్నవ రాత్రి ఉత్సవాల్లో కనక దుర్గమ్మ, ముత్యాలమ్మ తదితర ఆలయాల్లో పండుగ శోభను తీసుకొచ్చారు. భక్తులకు అందు బాటులో ఉండాలనే లక్ష్యంతో పరిపాలనా భవనం రెండో అంతస్తులోనున్న ఆయన కార్యాలయాన్ని కింద గదిలోకి మార్పు చేశారు. భక్తుల నుంచి వచ్చే ఫిర్యాదులను నేరుగా స్వీకరి స్తూ తక్షణం ఆ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటు న్నారు. దళారులను అడ్డుకట్టు వేసేందుకు ఆలయంలోసమర్థవంతమైనఅధికారులు నియమించారు తద్వారా దళారులకు అడ్డుకట్ట వేయ డం ద్వారా దర్శన టిక్కెట్ల విక్రయాలు పెరిగాయి. మునుపె న్నడు లేని విధంగాస్వామి అమ్మ దర్శనాలకు టికెట్లు కూడా పిఆర్వో కేయాల యంలో అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేశారు. గతం కంటే కూడా ఈ టిక్కెట్లు రోజువారిగా ఎక్కువ సంఖ్యలో భక్తులు కొను గోలు చేస్తున్నారు. దర్శన టిక్కెట్ల కొనుగోలు ఖచ్చితం చేయడంతో ఆదాయం మరింత పెరిగింది. దీనికితోడు హుండీ ఆదాయం గణనీయంగా పెరుగుతూ వస్తోంది. ఇలా పలు సంస్క రణలతో ముక్కంటి ఆలయాన్ని అభివృద్ధి బాటలో పయనిం పజేస్తున్న బాపిరెడ్డికి రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ ఉన్నతాది,కారుల నుంచి ప్రశంసలు వచ్చాయి. అంతేకాదు ఆయన పదవీ కాలాన్ని మరో ఎనిమిది నెలలు పెంచుతూ నిర్ణయం తీసుకు న్నారు. ఫలి తంగా పదవీ విరమణ ముక్కంటి చెంత చేసే భాగ్యం ఆయనకు లభించింది.